VISALAANDHRA Phone No. 75801 ఉదయం Reg'd No. BV 3147

విశాలాంధ్ర

704421

సంపుటి 24 సంచిక 35 | విజయవాడ 11-5-74 శనివారం | 4 పేజీలు 18 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా/పోస్టుద్వారా	
నెలకు	రు. 6-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరం	64-80	70-00

అదివారంతో సహా ప్రతిక 18 పైసలు

కస్టమ్స్ సవరణ బిల్లు

లోక్ సభకు ఆర్థికశాఖ మంత్రి సమర్పణ

న్యూఢిల్లీ, మే 10

నేడు లోక్‌సభలో కస్టమ్స్ డ్యూటీలకు సంబంధించిన చట్టాన్ని సవరించి, మరింత సమగ్రవంతం చేసేందుకుగాను ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ ఒక సవరణబిల్లు ప్రవేశపెట్టారు.

ఇదిలోకం



"పోలీసులకొరకు, పోలీసులచేత నడపబడుతున్నాయి, పాపం భారత రైల్వేలు"

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, మే 10

శాసనసభకు జరగనున్న ఎన్నికల తరువాత రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరగనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగంవెంగళరావు వెల్లడించారు. ప్రకటించారు.

రెండురోజుల ఢిల్లీ పర్యటన తరువాత నేడిక్కడ సచివాలయంలో పత్రికల వారితో మాట్లాడుతూ యీ విషయం తెలిపారు.

విశాఖపట్టణం వద్ద గల జింక్ స్మెల్టర్ ప్లాంట్‌కి అవసరమైన నీటి సరఫరాకై మేగాద్రి గడ్డ నీటి సరఫరా పథకానికి కేంద్రం రు. 2 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. యీ పథకానికి రు. 6 కోట్లు అవసరం.

పాలేరుకు సాగర్ నీరు

నాగార్జునసాగర్ ఎడమకాల్వద్వారా పాలేరుకు నీటిసరఫరా నిర్మాణంపైన విధంగా యీ సంవత్సరానికి జరుగుతుందని చెప్పారు.

కొత్తగూడెం దర్మల్ స్టేషన్‌లో విద్యుత్ ఉత్పత్తి 10 రోజులలో ప్రారంభం కానున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

రు. 80 కోట్లువ్యయం నాలుగుసిమెంట్ ఫ్యాక్టరీలను రాష్ట్రంలో త్వరలో స్థాపించనున్నట్లు ప్రకటించారు. ఇందులో రెండు రాయలసీమలోనూ, రెండు తెలంగాణాలోనూ స్థాపిస్తారని చెప్పారు.

ఇటీవల శాసనసభలో ఆమోదించిన విసోదపు పన్ను చట్టం సవరణద్వారా అవసరం రు. 4.8లక్షల ఆదాయం అభివృద్ధిపరచనున్నదని అన్నారు.

రైల్వే సమ్మె గూర్చి ప్రస్తావిస్తూ రాష్ట్రంలో పారిశ్రామిక ప్రశాంతత ఎలాంటిఅంతరాయం కలగలేదని తెలిపారు.

రైల్వే సమ్మె పరిస్థితిపై ప్రతిపక్ష నాయకులతో ప్రధాని చర్చలు

సంప్రతింపుల పునరుద్ధరణకు ఫకృద్దీన్ అహ్మద్ మూడంశాల ప్రతిపాదన?

న్యూఢిల్లీ, మే 10

సంప్రతింపుల కమిటీ నాయకుల విడుదల, ప్రభుత్వంతో సంప్రతింపులు తిరిగి ప్రారంభం, మూడు రోజుల సమ్మె ఉపసంహరణ-ఒకేసారి జరిపేందుకు ఒక పాకేజి పథకం నేటి ఉదయం ప్రతిపక్షనాయకులకు సూచించబడింది. రైల్వేలలో ఏర్పడిన ప్రస్తుత పరిస్థితి పరిష్కారానికిగాను ఈ పథకం సూచించబడింది.

ప్రస్తుతం జైలులోవున్న సంప్రతింపుల కమిటీ నాయకులతో యీ అంశంపై సంప్రతింపులు జరుపుతామని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వానికి చెప్పారు. తర్వాత మాత్రమే తమ అభిప్రాయం తెలియజేస్తామని వారు తెలిపారు.

ఒప్పందం కుదురుతుందని కొంతమంది నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తుండగా ప్రధానితో 90 నిముషాలపైన సమావేశం అయిన తర్వాత ఫెర్నాండెజ్‌తో సహా సంప్రతింపుల కమిటీ నాయకులతో తాము జరపలేదు జరిపేవరకు తాము చెప్పేది ఏమీ లేదని మరికొందరు తెలిపారు.

సమ్మె ఉపసంహరణకు మార్గాన్ని సుగమం చేయడానికి వీలుగా, సంప్రతింపులు తిరిగి ప్రారంభించవలసిందిగా కొందరు ప్రతిపక్ష నాయకులు యింత్రకమే సూచించారు. కాని ప్రభుత్వానికి అది ఆమోదయోగ్యం కాదని తెలియవచ్చింది.

ఒకేసారి సంప్రతింపుల కమిటీ నాయకుల విడుదల, సంప్రతింపులు, సమ్మె ఉపసంహరణకు సంబంధించిన పాకేజి పథకాలను, వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది.

పాకేజి పథకంపై సంప్రతింపుల కమిటీ అభిప్రాయం తెలియచేసిన తర్వాత, ఆ అభిప్రాయంపై ఆధారంగా, ప్రతిపక్షం, ప్రభుత్వానికి మధ్య మరొక సమావేశం జరుగుతుంది.

ప్రధానమంత్రి, శ్రీయుతులు జగ్‌జీవన్ రాం, అహ్మద్, వై. బి. దాజన్, ఉమాశంకర్ దీక్షిత్, లలిత్ నారాయణ మిశ్రా, శ్రీ షణికుకేశీ, కె. రామరామయ్య ప్రభుత్వం తరపున పాల్గొన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి, పార్లమెంటు ప్రతిపక్ష నాయకులకు మధ్య నేటి

(మిగతా 3 వ పేజీలో)

రక్షణశాఖ ఉద్యోగుల పని నిలుపుదల సమ్మె

శ్రీఎస్.ఎం. బెనర్జీ ధృవీకరణ

న్యూఢిల్లీ, మే 10

రైల్వే కార్మిక నాయకుల అరెస్టుకు నిరసనగా యీనెల 15 న రక్షణ ఉద్యోగులు పని నిలుపుదల సమ్మె చేస్తారని, అఖిలభారత రక్షణ శాఖ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ నేడు ధృవీకరించారు.

రైల్వే సమ్మెకు మద్దతు నివ్వడానికి అయన ఒక ప్రకటనలో రక్షణ శాఖ ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వానికి హెచ్చరిక

అఖిలభారత రక్షణశాఖ ఉద్యోగుల సమాఖ్య నాయకులు శ్రీ యస్వంత్‌కాప్లే అరెస్టువల్ల నిరసన ప్రకటిస్తూ రక్షణశాఖ ఉద్యోగులకు సంబంధించి వారి నాయకులనే అరెస్టు చేయ పూనుకుంటే యీ పని విరమించి సమ్మె తీవ్రమైనదూరం తీసుకొనగలదని అయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

"రైల్వే సిబ్బంది నాయకులే చొరవ తీసుకోవాలి"

రాజ్యసభలో మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ, మే 10

రైల్వే సమ్మె పరిష్కారానికి ప్రస్తుతం చొరవతీసుకోవలసింది రైల్వే సిబ్బందినాయకులేనని తాను భావిస్తున్నట్లు రైల్వేమంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా నేడు రాజ్యసభలో తెలిపారు.

నేటి పరిస్థితి ప్రధాన మంత్రి ఏర్పాటు చేసిన ప్రతిపక్ష నాయకుల సమావేశం, సమావేశంలో రూపొందించబడిన త్రిసూత్ర పథకంపై సమ్మెకు ప్రత్యామ్నాయ మంత్రి సమాధానం చెబుతూ పై విధంగా అన్నారు.

త్రిసూత్ర పథకాన్ని గురించి తెలియజేసే అధికారం తనకు లేదని అన్నారు

అయితే సమస్య త్వరగా పరిష్కారం కావాలని ప్రభుత్వం ఆసక్తితో వున్నదని అన్నారు. ఎంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామో అన్నది ముఖ్యమని చెప్పారు.

సమ్మె విరమించబడినంతవరకు వారేలా పరిష్కారాన్ని పాటించగలమని అయన ప్రశ్నించారు.

సమ్మె పరిస్థితిపై ప్రతిపాదించిన పాకేజీ పథకం తీర్మానంపై ఓటు తీసుకోవడం జరుగుతుందని సభ్యులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ సర్దేశాయ్, మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీ బిరేన్ ఘోష్ మాట్లాడుతూ పరిస్థితి తీవ్ర దశకు చేరుకుంటున్నదని, అందుచేత వెంటనే సమస్యను పరిష్కరించాలని తీర్మానం చేశారు.

సమ్మెను ఒక్కరోజుకూడా పొడిగించాలని తాము భావించడం లేదని శ్రీ బిరేన్ ఘోష్ అన్నారు.

రైల్వేప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, మే 10

సెంట్రల్, పశ్చిమ రైల్వేలలో గల బొంబాయి ప్రాంతంలోనూ, దక్షిణ రైల్వేలోని మద్రాసు ప్రాంతంలోనూ పబ్లిక్ రైళ్ళ రాకపోకలు క్రమేపీ మెరుగు పడుతున్నట్లు రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

బొంబాయి ప్రాంతంలో గూడ్స్ సర్వీసులు కూడా మెరుగుపడుతున్నాయి. నిర్యాతి తీసుకవచ్చిన ఒక స్పెషల్ గూడ్స్ రైలు నిన్న బొంబాయికి చేరుకుంది అని అయన చెప్పారు.

కోడికోడ్‌లో 8 మంది తాత్కాలికపు

కోడికోడ్, మే 10

కోడికోడ్‌లో నేడు 8 మంది గ్యాంగ్ మనిషిని తొలగించారు

కోడికోడ్, కన్నూర్‌ల మధ్య మూసివేయబడిన రైల్వేస్టేషన్లు నేటినుంచి తిరిగి చేయబడం ప్రారంభించినట్లు అధికారప్రతినిధి ఒకరు చెప్పారు

అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్ సమ్మె

విజయవాడ, మే 10

నిన్న, మొన్న సమ్మెలో పాల్గొనని అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్లు నేడు సమ్మెలో పాల్గొన్నట్లు యిక్కడకు అందిన వార్తలు తెల్పుతున్నాయి.

సమ్మెలో కార్మికులు మరింతగా పాల్గొంటున్నారనీ; రైల్వేమంత్రి తెలిపిన ఉద్యోగులపై ఎలాంటి ప్రతికూల చర్యలు తీసుకోబడలేదని కార్మిక ప్రతినిధులు తెల్పారు.

విజయవాడలో మార్షలింగ్ యార్డ్‌హౌండ్ కాబిన్ నిన్న సాయంత్రంనుండి మూసి వేయబడివుంది.

సి. ఐ. టి. యు. శాఖల కుపిలుపు

సి ఐ టి. యు. అనుబంధ సంఘాలన్నీ ఆక్కడి కక్కడ సమ్మెదారులకు అన్ని విధాల సహకరించాలని, రైల్వే కార్మికుల కోర్కెలకు ఏ విధంగా న్యాయమైనవో ప్రజలకు వివరించాలని సి.ఐ.టి.యు. ఆంధ్రప్రదేశ్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ పట్టా సత్యనారాయణ, శ్రీ నండూరి ప్రసాదరావులు నేడొక పత్రికా ప్రకటనలో పిలుపు యిచ్చారు.

రైల్వేకార్మికుల సమ్మెవల్ల ప్రభుత్వం తీసుకొన్న వైఖరి ఒక రైల్వేకార్మికులకే కాదు యావత్తు కేంద్రప్రభుత్వోద్యోగులకు, ట్రేడ్‌యూనియన్ ఉద్యమానికి సవాలని పేర్కొన్నారు.

ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకొని సమ్మె నాయకులను విడుదలచేసి సమస్యను న్యాయంగా పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

మనియార్డర్లు, రిజిష్టర్డు లెటర్ల పునరుద్ధరణ

న్యూఢిల్లీ, మే 10

నిన్నటినుండి రద్దుచేయబడిన మనియార్డర్లు రిజిష్టర్డులెటర్లు (ఇన్సూర్ చేయబడినవి కాక మిగిలినవాటిని) వెంటనే పునరుద్ధరించబడ్డాయి.

ఆయా ప్రాంతాల్లో తమ తమ విధక్షణతో యీ సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలిందిగా పోస్టుమాస్టర్ జనరల్‌కు ఉత్తర్వు నివ్వడినట్లు తంతి తపాలాశాఖ ప్రతినిధి నేడిక్కడ తెలిపారు.

ఆందోళనకై తంతి తపాలా ఉద్యోగులకు చెందిన కొన్ని సెక్షన్లు యిచ్చిన పిలుపు విషయమైన కారణంగా యీ పునరుద్ధరణ జరిగినట్లు ఆ ప్రతినిధి చెప్పారు.

శాంతియుతంగా, దృఢంగా సమ్మెను కొనసాగించండి

పుకార్లకు ప్రాధాన్యత యివ్వవద్దని రైల్వే ఉద్యోగులకు జాతీయ సమన్వయ సంఘం కార్యాచరణ కమిటీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 10

శాంతి యుతంగా, దృఢ సంకల్పంతో సమ్మెను కొనసాగించవలసిందిగా రైల్వే ఉద్యోగులకు జాతీయ సమన్వయ సంఘం కార్యాచరణ కమిటీ నేడు రైల్వే సిబ్బందికి విజ్ఞప్తి చేసింది

సమన్వయ పరిష్కారానికి వరకం రూపొందించబడినట్లు ప్రచారంలోకి వచ్చిన పుకార్లకు ఏ మాత్రం ప్రాధాన్యత యివ్వవద్దని కోరింది.

నేటి సాయంత్రం కార్యాచరణ కమిటీ సమావేశమై ఇంతవరకు సమ్మె పరిష్కారానికి ఏవర్గం నుండి కూడా ఏలాంటి ప్రతిపాదనా అందలేదని తెలియ జేసింది.

ఫెర్నాండెజ్ విజ్ఞప్తి

ప్రభుత్వరంగ సంస్థలతో సమానంగా వేతనాలు, బోనస్. ఈ రెండు డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించక పోయినట్లయితే సమన్వయకు పరిష్కారమే లేదని రైల్వే ఉద్యోగుల జాతీయ సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ ఫెర్నాండెజ్ తెలియజేశారు.

బైదరాబాదు శ్రీ ఫెర్నాండెజ్ చేసిన ప్రకటనను జాతీయ సమన్వయ సంఘం నేడు విడుదలచేసింది. పోలాటాన్ని కొనసాగించవలసిందిగా ఆయన రైల్వేసిబ్బందికి విజ్ఞప్తి చేశారు. ప్రాంతీయ సైన్యం, పరిపాలన భద్రతాదళాలు రైళ్ళను నడపలేవని అని స్పష్టీకరించారు.

అఖిల భారత లోకో సిబ్బంది అసోసియేషన్ ప్రెస్టిడెంట్ జనరల్ శ్రీ డి. జె. నాయుడు, జాయింట్ సెక్రటరీ జనరల్ శ్రీ హెచ్ యన్. చౌదరి సంయుక్తంగా ఒక ప్రకటన చేస్తూ విజయం పొందేవరకూ దాకా ఆందోళన కొనసాగిందాలని విజ్ఞప్తి చేశారు. వారి ప్రకటనను సమన్వయ సంఘం నేడు విడుదల చేసింది.

మే 15 సమ్మె

శ్రీ కపర్ది పిలుపు

హైదరాబాదు, మే 10

కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు మే 15 న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయవలసిందిగా ఎ.ఐ.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఏ. యస్. కపర్ది అనుబంధ సంఘాలకు పిలుపు యిచ్చారు.

సమ్మె కార్యాచరణకు ఎ. ఐ. టి. యు. సి అనుబంధ యూనియన్లన్నిటి సంపిద్దం కావాలని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇతర అన్ని యూనియన్లతో సహకరించి మే 15 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

రకరకాల యూనియన్లు, బోనస్ నిరాకరణ సమయంలో ప్రదర్శనలు, గేట్ మీటింగులు నిరసనలను జరపాలని కోరారు.

అణచివేత చర్యలను ఉపసంహరించి, రైల్వే ఉద్యోగుల జాతీయ కార్యాచరణ కమిటీతో సామరస్య పూర్వకమైన పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానాలు చేయాలని కోరారు.

కేంద్ర యూనివర్శిటీ స్పెషల్ ఆఫీసరు

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మే 10

హైదరాబాదులో ఏర్పాటు చేయబడ్డ కేంద్ర యూనివర్శిటీకి యానిలాకడలోగా స్పెషల్ ఆఫీసర్‌ను నియమించనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడించారు.

గత రెండు రోజులుగా ఢిల్లీలో కేంద్ర నాయకులతో చర్చించి ముఖ్యమంత్రి యీనిర్ణయం చేసుకున్నారు. ఈ స్పెషల్ ఆఫీసర్ కేంద్ర యూనివర్శిటీకి వైస్‌ఛాన్సలర్‌గా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యివ్వదలచిన సహాయం మొత్తాన్ని కొద్ది రోజులలో ప్రధాని ప్రకటించనున్నారని ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ కేంద్ర యూనివర్శిటీకి సంబంధించిన స్థల నిర్ణయం యింకా జరగలేదు. స్పెషల్ ఆఫీసరు నిర్ణయం తరువాత ప్రాథమిక పర్యటన చేపట్టడం జరుగుతుందని చెప్పారు.

ఇందుకు వెయ్యి ఎకరాల స్థలం అవసరమని భావిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మానంద రెడ్డి చిత్తూరు ప్రాంతం, కుకట్‌పల్లి ప్రాంతం పరిశీలనలో వున్నట్లు చెప్పారు.

రైల్వే ఉద్యోగులపై అధికార్ల ఆగడాలు

శ్రీయుతులు కుమారన్, జోస్యభట్ల ఖండన

హైదరాబాదు, మే 10

సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి, రైల్వే అధికారులు అనుసరిస్తున్న దురాగతాలను ఇండియన్ రైల్వే వర్కర్సు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి.కె. కుమారన్ దక్షిణ మధ్య రైల్వే వర్కర్సుయూనియన్ ప్రధాన కార్యదర్శి జోస్యభట్ల సత్యనారాయణ ఒక ప్రకటనలో ఖండించారు.

ప్రకటనలో యింకా యిలా వుంది:

హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని అనేక ప్రాంతాలలోగల రైల్వేక్వార్టర్లను నిన్న, నేడు పరిశీలించాం 9వ లేక 8 మధ్యభాగపు క్వార్టర్లను వదలకుపోకపోతే వస్తేరుదు చేస్తామని రైల్వేమంత్రిచేసిన హెచ్చరికను ఉద్యోగులు భాగపు చేయబడలేదు. వారు ఎంతో ధైర్యంగా వున్నారు.

అయితే స్థానిక రైల్వే అధికారులు డిప్యూటీ జనరల్ శ్రీ వెంకట్ శ్రీ పూరి డి. పి. ఓ. శ్రీ వేణుగోపాల్‌లు ప్రతి ఒక్కరికీ వెళ్ళి అరెస్టుచేస్తామని ఉద్యోగులను బెదరిస్తున్నారు. రైల్వేక్వార్టర్ల నుండి వారి కుటుంబాలను ఖాళీచేయిస్తామని బెదరిస్తున్నారు.

పోలీసులను, ఆర్. పి. ఎఫ్.ను వినియోగించి, కాంతియుతంగా సమ్మె చేస్తున్న ఉద్యోగులను బెదరింపజూచినికి ప్రయత్నిస్తున్నారు

అధికారులు ఈ దురాగతాలను తీవ్రంగా ఖండిస్తున్నాం.

సమ్మెకు సంఘీభావాన్ని ప్రకటించడానికి నికింద్రాబాద్‌లో జహీరాబాద్ సభను ఏర్పాటు చేసేందుకు ఆల్ ట్రేడ్ యూనియన్లకు అనుమతి నిరాకరించిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నాం.

సమ్మెకు సంఘీభావాన్ని ప్రకటించడానికి నికింద్రాబాద్‌లో జహీరాబాద్ సభను ఏర్పాటు చేసేందుకు ఆల్ ట్రేడ్ యూనియన్లకు అనుమతి నిరాకరించిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నాం.

సమ్మెకు సందర్భంగా అరెస్టు చేయబడిన వారందరికీ ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, వారిని వేధించేందుకు రాజకీయ శక్తులు ఐక్యం కావలసిందిగా ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది

ప్లానింగ్ కమిషన్ సమావేశం

న్యూఢిల్లీ, మే 10

రేపు ప్రణాళిక పూర్తి చేసేందుకు కావలసిన తాత్కాలిక కార్యక్రమం రూపొందించడానికి ప్లానింగ్ కమిషన్ సమావేశం ప్రధాని అధ్యక్షతన రేపు జరుగుతుంది.

నిన్న జరగవలసిన యీ సమావేశం లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ కారణంగా జరగలేదు.

ఈ సమావేశం ప్రస్తుత ఆర్థిక పరిస్థితి సమీక్షించి, ధరలు పెరుగుదల కొనసాగుతున్న కారణంగా పెరుగుతున్న ప్రణాళికా అంచనాలను నిరోధించడానికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చిస్తుంది.

లోక్‌సభ వాయిదా

న్యూఢిల్లీ, మే 10

లోక్‌సభ నేడు నిరవధికంగా వాయిదా పడింది.

ఢిల్లీ ఘర్షణలను అణచివేయడంలో ప్రభుత్వవైఫల్యం

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ నిరసన

న్యూఢిల్లీ, మే 9

ఢిల్లీ సదర్ బజార్ ప్రాంతంలో మే 6 వ తేదీన జరిగిన మత కొట్లాటలను అణచివేయడంలో ప్రభుత్వం, పోలీసు పూర్తిగా విఫలమైనందుకు భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం నేడిక్కడ విడుదల చేసిన ప్రకటనలో తీవ్రంగా ఖండించింది.

ఆ పోటనుట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, వ్యక్తిగత స్వప్రయోజనాలతోకూడిన దెబ్బలాట, ఒకేసారి సుమారు బస్సు తదితరవస్తువుల్లోళ్ళ ప్రాంతంలో అనేక హత్యలు, గృహదహనాలకు దారితీసిందంటే, అంతకు ముందుగానే నిర్ణయించుకున్న ఒక ఎత్తుగడ ప్రకారం జరిగాయన్న నిర్ణయానికి రావలసివస్తుందని కమ్యూనిస్టుపార్టీ తెలియజేసింది.

ఈ మతకొట్లాటలను ఆర్. యస్. యస్, ప్రధాన కారణమని తెలుపుతూ, ఆర్. యస్. యస్., జనసంఘ్ హింసాత్మకమైన ఉన్మత్త దుర్మార్గాలకు మత సంబంధమైన పిలుపులు సృష్టించి, రాజధానిలో జనసంఘ్ బలపరుస్తున్న దోంగ నిరసనలను, అక్రమాలాపేక్షకులకు వ్యతిరేకంగా క్రమక్రమ ప్రజలు కొనసాగిస్తున్న పోరాటాన్ని విచ్ఛిన్నం చేస్తాయని నిర్ణయించుకున్నాయి న్యూఢిల్లీలో ఎప్రిల్ 9 వ తేదీన వామపక్ష పార్టీలు అవూర్వమైన బంద్ నిర్వహించడాన్ని దృష్టిలో పెట్టుకుని, మతతత్వ, అభివృద్ధివిరోధక శక్తులు అరాజకాన్ని, అశ్వవస్థను సృష్టించేయనీ, వారు అనుసరించే రాజకీయ ఎత్తుగడలో యీ చర్యలు ఒకభాగమని ఆ ప్రకటన తెలిపింది

జాతీయ సమైక్యతా మండలి చేసిన సిఫారసులను వెంటనే అమలు జరపవలసిందిగా భారత కమ్యూనిస్టుపార్టీ డిమాండ్ చేసింది

లౌకిక విధానం, ప్రజాస్వామ్య పరిరక్షణకు క్రమబద్ధంగా అలోచించే అన్ని రాజకీయ శక్తులు ఐక్యం కావలసిందిగా ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది

దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవప్రభుత్వ గుర్తింపు కై డిమాండ్ : రాజ్యసభలో

న్యూఢిల్లీ, మే 10

అంతర్జాతీయ సహకారసభలో దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని భారతదేశం ఆలస్యపరిచిందనీ, న్యూఢిల్లీలో సమాచార కార్యాలయం ఏర్పాటు చేసుకొనేందుకు ఆ ప్రభుత్వానికి అవకాశం యిచ్చే విషయం తన సమయంలో నిర్ణయిస్తామనీ, విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ విషయమై భారత వైఖరి గురించి తాత్కాలిక విప్లవ ప్రభుత్వానికి పూర్తిగా తెలియనిది అయిన చెప్పారు.

అంతకు ముందు విదేశాంగ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ సుందరేంద్ర పాల్ సింగ్, డాక్టర్ అర్. కె. తర్కవర్తి ప్రశ్నకు సమాధానం చెబుతూ భారతదేశంలో ఆర్మీనీ గుర్తించి, దక్షిణవియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని ఎందుకు గుర్తించడంలేదని, హెచ్. డి. మాలవీయా, యస్. జి సర్దేశాయ్, మాచ్చా కురియన్, కాశీముఖర్జీ ప్రభృతులు ప్రశ్నించారు.

ఒక్కొక్క దేశం గుర్తించి సమన్వయం చేసివేడిగా చూడాలని. భారత దేశం తూర్పు ఆర్మీనీ గుర్తించి, దక్షిణవియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని ఎందుకు గుర్తించలేదని అడుగకూడదని మంత్రి అన్నారు. తూర్పుఆర్మీని ప్రభుత్వంతో విస్తృతంగా చర్చలు జరిపిన అనంతరం ఆ చర్య తీసుకొన్నామని అయన అన్నారు.

మూడవరోజు సమ్మె

న్యూఢిల్లీ, మే 10

రైల్వే సమ్మె నేడు మూడవరోజు విజయవంతంగా కొనసాగుతున్నది. ఢిల్లీలో నిన్నటినుండి లోకోసిబ్బంది కూడా సమ్మెలో చేరారు. మైసూర్ డివిజన్‌లో 120 మంది తాత్కాలిక ఉద్యోగులను సస్పెండ్ చేశారు.

ఢిల్లీలో నిన్నటినుండిలోకోసిబ్బందికూడా సమ్మెలో చేరారు. అయితే లోకోసిబ్బందిలో ఎక్కువమంది డ్యూటీలో వున్నారని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఢిల్లీనుండి అతి స్వల్ప సంఖ్యలో మాత్రమే రైళ్ళు నడుపబడుతున్నాయి. అని 12 గంటలనుండి 16 గంటలవరకు లేటుగా ఢిల్లీకి చేరటంగాని, ఢిల్లీనుండి బయలు దేరటంగాని జరుగుతూంది

మొత్తంమీద పరిస్థితి నిన్నటిలాగానే వుంది కొన్ని పరిష్కరించవలసిన సమస్యలు వున్నాయి అని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

నిర్మానుష్యంగావున్న ఢిల్లీ, హౌరాస్టేషన్లు

నేడుకూడా ఢిల్లీ, హౌరా రైల్వేస్టేషన్లు నిర్మానుష్యంగా వున్నాయి. అయితే అధికారులు మాత్రం నేడు అదనంగా రైళ్ళను నడిపినట్లు ప్రకటించుకున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో

హైదరాబాద్, మే 10

ఇక్కడిలాలాగూడా రైల్వే వర్క్‌షాపులో నేడు మూడవరోజుకూడా పెద్ద ఎత్తున గేటు హాజరు కొనసాగినప్పటికి నగరంలో మరి రైల్వే స్టేషన్లలో హాజరుబాగానే వుందని నేటి ఉదయం అధికారులు తెలిపారు.

సమ్మె పరిస్థితిపై యిదివర్గాలలో (సమ్మె దాన్లు-ప్రభుత్వ) మూర్చే మీ జరగలేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ భగవాన్ దాస్ నేడిక్కడ ప్రకటించారు.

445 మంది అరెస్టు

రాష్ట్రం మొత్తంమీద నేటికి 445 మంది అరెస్టు చేయబడినట్లు చెప్పారు.

నిన్న బొల్లారం సబర్బన్ రైలును నిలిపి వేయగానే ఆలస్యంతో ఒక రైల్వే ఉద్యోగి శ్రీ మున్నిస్వామికొపహా ఓ గుర్తి అరెస్టు చేసినట్లు తెలిపారు.

విజయవాడ-విశాఖ రైలును విశాఖలో నిలిపివేసి వెళ్ళనందుకు డీసెల్ ఇంజన్ డ్రైవరు శ్రీ రామారావును రక్షణ విభాగపు సిబ్బంది అరెస్టు చేసినట్లు ప్రకటించారు.

23 మంది తొలగింపు

దక్షిణ మధ్యరైల్వేలో యిప్పటివరకు 23 మంది ఉద్యోగులను సర్వీసులోనుండి తొలగించినట్లు అయన తెలియజేశారు.

నిన్నటికన్నా యీరోజు రైళ్ళ కదలిక అధికంగా జరుగుతుందని సంతృప్తి ప్రకటించారు. 60.00 కాకం ప్రయాణీకులు ప్రయాణం చేస్తున్నారన్నారు.

రైల్వే సమ్మె కారణంగా ఆర్. టి. సి. అనేకం 100 సర్వీసులను నడిపిస్తున్నదని అయన తెలియజేశారు.

లస్కరీ అరెస్టు

సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ శేఖర్‌సింగ్ లస్కరీ నేడు ఉదయం హైదరాబాదులో దేశ రక్షణ నిబంధనల క్రింద అరెస్టుచేయబడ్డారు.

దక్షిణ రైల్వేలో

దక్షిణ రైల్వేలో నేడు ఉద్యోగుహాజరు మెరుగైనదని దక్షిణరైల్వే అధికారులు తెలియజేశారు, ఎలాంటి అవరోధాలు లేకుండా

(మిగతా 3 వ పేజీలో)

సమ్మెలో పాల్గొనవద్దు

పి. అండ్ టి. ఉద్యోగులకు ఓ.పి.గుప్తా పిలుపు

న్యూఢిల్లీ, మే 9

రైల్వే ఉద్యోగుల డిమాండ్లకు పరిష్కారం కనిపెట్టేందుకు ప్రభుత్వాలు జరుగుతున్న సమయంలో అదే డిమాండ్ల పైన సమ్మె చేయడం సరియుకాదని తంతి తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఓ. పి. గుప్తా నేడొక ప్రకటనలో పి. అండ్ టి. ఉద్యోగులను కోరారు.

ఒంటెత్తు పోకడలతో, రాజకీయ కారణాలతో కొంతమంది నాయకులు యిచ్చిన సమ్మె పిలుపును పి. అండ్ టి. కార్మికులు త్రోసిపుచ్చారని ఆయన అన్నారు.

రైల్వేకార్మికులు వీరోచితమైన పోరాటం జరుపుతున్న సమయంలో, అదే కోర్కెలపై సమ్మె చేయాలని పిలుపు యివ్వడం వాంఛనీయం కాదని, అలాగే సమంజసం కాదనీ ఆయన అన్నారు.

జార్జి ఫెర్నాండెజ్ యితర రైల్వే కార్మిక నాయకులను విడుదలచేసి, సమస్యను పరిష్కరించడానికి సంప్రదింపులు ప్రారంభించాలని పి. అండ్ టి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఐక్యమై ప్రభుత్వంపై వత్తిడి తేవాలని గుప్తా తెలియచేశారు.

రైల్వే ఉద్యోగులకు సంఘీభావంగా ప్రదర్శనలు జరపాలని ఆయన పిలుపు యిచ్చారు.

భారత్‌కు 9 వ సారి రు112-50కోట్లరుణం

న్యూఢిల్లీ, మే 10

అంతర్జాతీయ అభివృద్ధి అసోసియేషన్ నుండి భారత్ రు. 112.50 కోట్లు రుణం తీసుకోనున్నట్లు ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీపి. వకోదరకు తెలియజేశారు.

పారిశ్రామిక దిగుమతుల నిమిత్తం తీసుకొనే యీ రుణం ఈ అసోసియేషన్ నుండి తీసుకోవటం 9 వ సారి.

అసోసియేషన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల అనుమతికోసం వేచివుంది. ఈ రుణాన్ని 50 సంవత్సరాలలో తీర్చవలసి వస్తుంది. మరో 10 సంవత్సరాల

విశాలాంధ్ర

1974 మే 11 శనివారం

బీహారులో మితవాదకుట్ర

బీహారు రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా ఇవ్వకపోతే గ్రామ స్థాయినుండి రాష్ట్ర స్థాయివరకు పోటీ ప్రభుత్వం ఏర్పరుస్తామని జనసంఘ్, తదితర మితవాద పార్టీలు హెచ్చరిస్తున్నాయి. ప్రస్తుత శాసనసభ రద్దు చేయనట్లయితే దాని స్థానే "ప్రజా శాసనసభ"ను విలుస్తామని ఎస్.ఎస్.పి. నాయకులు బెదరించుతున్నారు. "విధానసభ రద్దు కావాలి" అంటూ బీహార్‌లో సిండికేట్, జనసంఘ్, ఎస్.ఎస్.పి. పార్టీలు జయ ప్రకాశ్ నారాయణ్, ఆయన వెనుక గల సంస్థలు చేస్తున్న ఆందోళన ఉద్యమాన్ని ఉధృతం చేయాలనే తలంపుతోనే జనసంఘ్, ఎస్. ఎస్. పి. శాసనసభ్యులు కొంతమంది మొన్న తమ శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా సమర్పించారు.

శాసనసభా సభ్యత్వానికి ఏ సభ్యుడైనా యథేచ్ఛగా రాజీనామా ఇవ్వవచ్చు. ఆ హక్కు ప్రతి సభ్యునికి ఉంది. Xతంత్రంలోనూ అనేక ప్రజా సమస్యలపై కమ్యూనిస్టు సభ్యులు, ఇతర ప్రజాతంత్రవాదులు తమ శాసనసభా, లోక్ సభా సభ్యత్వాలకు రాజీనామాలు ఇచ్చిన ఉదాహరణలు ఉన్నాయి.

కాని మితవాదపార్టీలు, వారితోకలసిన ఎస్.ఎస్.పి.లాంటి అతివాద అవకాశవాద పార్టీలు బీహార్‌లో ఆశిస్తున్న దేమిటి?

ధరల పెరుగుదలను అరికట్టేందుకు, అవినీతిని మూలమాపేందుకు యీ ఆందోళనను తాము నిర్వహిస్తున్నట్టు వీరి ప్రకటనలు ఘోషిస్తున్నాయి.

రాష్ట్ర కాంగ్రెసు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ధరల పెరుగుదలను ఆస్కారమిచ్చాయి. అవినీతి పెరిగిపోయింది. కాని వీటిని నివారించేందుకు అవలంబించే ప్రత్యామ్నాయ విధానాన్ని ఈ పార్టీలలో ఏ ఒక్కటి నిర్దిష్టంగా ప్రకటించలేదు. అఖిలభారతస్థాయిలో వీరి ప్రకటిత విధానాలు మరింత ధరలు పెరుగుదలకు, అవినీతికి ప్రోద్బలంచేసేవిగానే వున్నాయి. బడా పెట్టుబడిదారుల, వ్యాపారస్తుల కోరలకు ప్రజలను బలిచేసే వీరి ఆర్థిక విధానాలు నిజమైన ప్రత్యామ్నాయం కాదు. ప్రస్తుత శాసనసభ రద్దయినంతమాత్రాన ధరలు తగ్గుతాయనీ, అవినీతి అడుగంటిపోతుందనీ భావించటం ఒట్టి భ్రమే కాగలదు.

శాసనసభా రద్దు నినాదం వెనుకఉన్న ఈ పార్టీలకు గల దృక్పథం వేరు. వ్యూహం వేరు. ప్రజా అసంతృప్తిని వినియోగించుకుని ఎంతటిదార్ఢ్యకరపద్ధతులు అనుసరించినా శాసనసభనురద్దుచేసి, సాధ్యమయితే ఎన్నికలలో గెలవాలి. అది అసాధ్యమయితే వీరు ఇప్పుడు బాహాటంగానే ప్రకటిస్తున్నట్లు పోటీ ప్రభుత్వాన్ని నెలకొల్పాలి. శాసన సభ్యుడుగా ఒకసారి ఎన్నికయినంతమాత్రాన, ఆ సభ్యుడు తన విధి నిర్వహణలో విఫలమయినా, అవినీతికి దాసోహమన్నా, ప్రజా విద్రోహిగా మారినా ఏ సంవత్సరాల శాసనసభ్యత్వం తిరుగులేదిగా ఉండాలని ఏ ప్రజాతంత్రవాది కోరలేడు. కనుకనే "రికాల్" పద్ధతిని ప్రవేశపెట్టాలని కమ్యూనిస్టుపార్టీ డిమాండ్ చేస్తున్నది. అలాకాకుండా ప్రజాభిమతంతో ఏమిత్తంలేకుండా, మొత్తంగానే శాసనసభను రద్దుచేయండి లేదా పోటీ శాసనసభను ఏర్పాటుచేస్తామని మితవాదపార్టీలు చెప్తున్న గగ్గోలులో అంతరార్థం ఏమిటి?

ప్రజాసీకంలో గందరగోళం సృష్టించి, దాని ఆధారంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసంచేసి, విప్లవ ప్రతిఘాత కుట్రకు మితవాదపార్టీలు జరుపుతున్న సన్నాహాలను ప్రజాతంత్రవాదులంతా సమైక్యంగా ప్రతిఘటించాలి. కాని విచారకరమైనదేమంటే మార్క్సిస్టుపార్టీలాంటి వామపక్ష పార్టీ సైతం మితవాదుల వ్యూహంలో ఏ కారణాలవల్లనో తేనీటి భాగస్వామి కావడం, ఆ నినాదాలనే ఎకరువు పెట్టడం జరుగుతూంది. ప్రజాస్వామ్యాన్ని సంరక్షించేందుకు బీహారు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి చేపట్టిన విస్తృత కార్యక్రమానికి ప్రజాదరణ లభిస్తున్నది. రాష్ట్రమంతటా ఏప్రిల్ 25 న పెద్ద ప్రదర్శనలు జరిగాయి మార్చి 5 నుండి యువజన, విద్యార్థి దళాల పాదయాత్ర ప్రారంభమయింది. శాసనసభ రద్దు కారాదు అనే నినాదంపై మే 15 నాటికి 15 లక్షల సంతకాలు సేకరించుతున్నారు.

ధరల పెరుగుదలకు, అవినీతికి వ్యతిరేకంగా ప్రభుత్వ విధానాలలో మార్పు తెచ్చేందుకు, జనస్వాములు బడాపెట్టుబడిదారులను ఎండకడుతూ ప్రజాసమీకరణ, ప్రజా పోరాటాలు ఉధృతంచేయటం ఒక్కటే సరియైన మార్గం.

సంఘీభావ ముసుగులో అవకాశవాదుల కుత్సితమైన ఎత్తుగడలపట్ల అప్రమత్తత

దేశభక్తియుతమైన రైల్వే కార్మిక సమ్మె ప్రారంభమయింది. నేలాది కార్మిక కర్తలను అరెస్టు చేసి ప్రభుత్వం రైల్వే కార్మికులపై అత్యంత దారుణమైన దమనకాండకు తలపడింది. ప్రభుత్వ దారుణ దమనకాండను ప్రతి విప్లవకారీ, అభ్యుదయ వాదులూ, అన్ని కార్మిక సంఘాలు, భారతదేశ అభ్యుదయాన్ని కాంక్షించే ప్రతి పౌరుడు ముక్తకంఠంతో ఖండించారు. రైల్వే కార్మిక నాయకులు కోరుతున్నట్లుగా సంప్రతింపుల ద్వారా సమస్యల పరిష్కారానికి ముందుకు

చిలుకూరి సూర్యనారాయణ

అధ్యక్షులు, ఆలిండియా టెక్నికల్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్ యూనియన్, లైట్‌హౌస్ క్లాస్ IV ఆంధ్ర సర్కిల్

రావలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. అందుకు తగిన వాతావరణాన్ని సృష్టించటానికి వీలుగా అరెస్టయిన నాయకులను నిర్బంధ విచారణ సంప్రతింపుల కమిటీ సభ్యులను తక్షణం విడుదల చేయాలని కోరుతూ కమిటీ విజ్ఞప్తి చేసింది. అయినా ప్రభుత్వం పెడచెవిని పెట్టింది.

సహనమంత్రికి చేసిన విజ్ఞప్తికూడా బూడిదలో పోసిన పన్నీరైంది. తనను విడుదల చేయకపోయినా, జైలులోనయినా వచ్చే కాస్త సంప్రతింపులకు సిద్ధమని శ్రీ పెర్నాండెజ్ ప్రకటించాడు. దానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లులేదు.

ఈ పరిణామాన్ని ఒక్కటే దుఃఖపు చేస్తాయి. కడుపుటల్లో అభివృద్ధినిరోధక వర్గాలు చాలా పట్టుబిగితో మొత్తం ప్రభుత్వాన్ని లొంగదీసుకొని ప్రజుత్వాన్ని అభివృద్ధి నిరోధక ఎంధాలో నడిపించడానికి, కార్మిక వ్యతిరేక, ప్రజావ్యతిరేకవిధానాలను అనుసరించజేయటానికి కార్మికవర్గాన్ని, దాని ఉద్యమాన్ని తుదముట్టించే విధ్వంసం చేయటానికి సిద్ధమౌతున్నాయనేది స్పష్టంగానే కనుపిస్తుంది.

అందువలన రైల్వే కార్మిక సమ్మెను పూర్తిగా బలపరచి అన్ని విధాలా మద్దతు ప్రకటించవలసిన నైతిక బాధ్యత ప్రతి కార్మిక సంఘంపైన, అభ్యుదయవాదులు ప్రజాతంత్రవాదులపైన ఉంది. అంతమాత్రంచేత అవకాశవాద వైఖరి విడిచిపెట్టి, దుస్సాహసిక వైఖరి అనుసరించవలసిన పనిలేదు.

అవకాశవాదుల అర్భాటాలు

కాని తంతి తపాలా ఉద్యమంలోని మార్క్సిస్టు సర్కిల్లేతర, ఉగ్రవాదులు దాని అనుసరులైన అవకాశవాదులు జాతీయ తంతి తపాలా కార్మిక సమాఖ్య పేరిట అడివిరంగా ఉగ్రవాదానుసరణకు పూనుకున్నారు. శ్రీ ఎస్.కె. వాస్ కేంద్ర ప్రభుత్వోద్యోగుల కాన్ఫెడరేషన్ పేరిట ప్రకటనలు చేశారు. మే 10 వ తేదీనుండి మొత్తం కేంద్ర ప్రభుత్వోద్యోగులందరు నిరవధిక సమ్మెలో పాల్గొనేది ఆ ప్రకటన సారాంశం. కమ్యూనిస్టుదాయాదులైన శ్రీ కె. రామమూర్తి ప్రభుత్వ ఎత్తులకు జిత్తులకు తలవంచి సమ్మె చేస్తున్నారు. ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ పి. అండ్ టి. ఆర్గనైజేషన్స్ తరపున ప్రకటనచేస్తూ రైల్వే కార్మికులకు మద్దతుగా వారి సమ్మె జరుగుతున్నంతకాలం సర్వధా సంప్రతింపులు జరపాలని ప్రతిరోజు ఒక గంట పని నిలుపుదల చేయాలనీ తంతి తపాలా కార్మికులందరికీ విజ్ఞప్తి చేశారు. వరుసగా తంతితపాలా కార్మికులలో చాలా గందరగోళాన్ని సృష్టించింది.

వీరికితోడు ఆంధ్రప్రదేశ్‌లోని ఉగ్రవాదులు తమ డిమాండ్లు పరిష్కారంకోసం (రైల్వే కార్మికుల మద్దతుకోసం మాత్రం కాదు!) 10 వ తేదీ నుండి నిరవధిక సమ్మె ప్రారంభించాలంటూ జిల్లాలకు విజ్ఞప్తి చేస్తూ వార్ పోస్టర్లు కూడా వేశారు. క్రమంగా గందరగోళాన్ని సృష్టించాలని యీ దుస్సాహసికవాదులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

కాని జాతీయ తంతి తపాలా కార్మిక సమాఖ్య కార్యవర్గం అన్ని పరిస్థితులను సమీక్షించినమీదట ప్రశాంతంగా ఉండాలని క్రమశిక్షణకు విజ్ఞప్తి చేసింది. తంతి తపాలా కార్మికుల సమస్యలపై తంతితపాలాబోర్డుతో సంప్రతింపులు కొనసాగుతున్నాయని, అవి ఒక మౌలిక మైన దశకు చేరుకున్నాయని, ఉమ్మడి సమస్యలపై ప్రభుత్వానికి సమర్పించిన మెమొరాండంపై యింతవరకు సంప్రతింపులు ప్రారంభం కాలేదని తెలియజేసింది. ఆర్థికమంత్రి శ్రీ చౌహాన్ యిటీవలే సమస్యలపై సంప్రతింపులు జరిపే సమయం లేదని పార్లమెంటులో ప్రకటించారని కొంతమంది ఉగ్రవాదులు వక్ర భాష్యం చెబుతున్నారు. నిజానికి మంత్రివర్గం అనుమతి లేకుండా ఆ సమస్యలు తీరగలవేనని మాత్రమే అయన అన్నాడు. అందువలన ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆ విధమైన ఒత్తిడి తీసుకువెళ్లటానికి వీలుగా ఉమ్మడి సమస్యలపై గ్రామీణులను సమీకరించాలని, అందుకు అవకాశంగా ఉన్న అనైక్యతను కొలగించి ఐక్య ఉద్యమాన్ని నిర్మించాలని జాతీయ తంతి తపాలా కార్మిక సమాఖ్య కార్యవర్గం ప్రతిపాదించింది కాని ఉగ్రవాదులు, అవకాశవాదులు అందుకు తిరస్కరించారు. తాము జాతీయ తంతి తపాలా కార్మిక సమాఖ్యకు. కాన్ఫెడరేషన్‌కు నిజమైన ప్రతినిధులమని గుర్తించాలనీ, తమ మాటే నిజమైన ప్రతిపాదనగా గుర్తించి తదనుగుణంగా సంప్రతింపులు జరపాలనీ వీరు డిమాండు చేస్తున్నారు. అంటే రైల్వే కార్మిక సమ్మె వల్ల ఉత్పన్నమైన పరిస్థితిని తమ ఉద్యోగానికాని వింటమేంటు రెచ్చగొట్టి తమ స్వార్థ ప్రయోజనాలకు తంతి తపాలా కార్మికులను, యితర కేంద్ర ప్రభుత్వోద్యోగులను పావులుగా ఉపయోగించుకోవాలని చూస్తున్నారు.

ఇదే అసలు ప్రమాదం వీరి యీ కుత్సితమైన ఎత్తుగడను ఖండించటం అవసరమైన అవసరం ఎంతైనా ఉంది

సంఘీభావ ప్రకటనకు సరైన మార్గమేది?

కాని సాధారణ కార్మికులు, స్థానిక సంఘాల కార్యకర్తలు యీ కుటిల నీతిని అర్థంచేసుకోలేక రైల్వే కార్మికులకు సంఘీభావం తెలియజేయటానికి నిరవధిక సమ్మె ఒకటే మార్గమని అనుకుంటున్నారు. అటువంటి ప్రచారమూ చేస్తున్నారు అదొక్కటే మార్గమయితే మిగిలిన కార్మికవర్గం మిద్యాంగం అవుతుంది. ఉద్యోగులు, వాస్తవ ప్రభుత్వోద్యోగులు స్థానిక, సంస్థలవారుమూకుమ్మడిగా ఉద్యోగానికి రాకపోవటమే సంఘీభావ ప్రకటనకు సరైన మార్గమేది? కనీసం ఇలాంటి ఆలోచనలు కలిగి ఉన్నారు. ఉమ్మడి సమస్యలపై ప్రభుత్వానికి సమర్పించిన మెమొరాండంపై యీ నిరవధిక సమ్మెలో చేరాలి. కానిదారెందుకు చేరకుండలేదు? దీనిప్రశ్నకు ప్రతి కార్మికుడు సమాధానం చెప్పుకోవాలి.

సామూహికమెమొరాండం, ప్రదర్శనలు వరిపిడంగా ఉంటాయి అందుకే ఆంధ్ర సర్కిల్లు తంతితపాలా కార్మికసంఘం సమస్యలు సంప్రతింపులు, ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్రప్రభుత్వోద్యోగుల సమాఖ్య 7 వ తారీఖునగాని, లేదా ఆ తర్వాత తమ కనుకూలమైన మరో రోజు గాని తంతి తపాలా కార్మికులు, యితరులు కలసి సంయుక్త ప్రదర్శనలు చేయాలని విజ్ఞప్తి చేశాయి కేంద్ర సంఘాల ఆదేశాల మేరకు ప్రదర్శనలు చేయాలని కోరుతూ కేంద్ర సంఘాల ఆదేశాలమేరకు నిర్వహించటానికి సిద్ధంగా ఉండాలనికూడా మా విజ్ఞప్తి.

దేశ ఆర్థిక వ్యవస్థ అధోగతి పాలవడానికి కారకులు ఎవరు?

దేశ ఆర్థిక వనరులు నానాటికి తగ్గిపోతున్న ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో రైల్వే కార్మికుల కోర్కెలు అంగీకరించటం సాధ్యంకాదనీ, ఆదిగంగా అంగీకరించితే దేశ ఆర్థిక పరిస్థితి మరింత క్లిష్టమవుతుందనీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ లోక్‌సభలో అత్యవసర తీర్మానంపై చర్చకు సమాధానం యిస్తూ అన్నారు. రైల్వే కార్మికులంటే హీనమైన పరిస్థితులలో పనిచేస్తున్నారని అమె అన్నారు.

రైల్వే కార్మికుల డిమాండ్లను అంగీకరించకపోవడానికి ప్రభుత్వం సాకుగా చూపుతున్న ఆర్థిక సంక్షోభం కార్మికుల వేతనాల పెంపుదలవల్ల ఏర్పడలేదు. నేటి ఆర్థిక సంక్షోభానికి ప్రభుత్వం అనుసరించుకున్న గుత్త పెట్టుబడిదారీ అనుకూల విధానాలే కారణం.

గత 26 సంవత్సరాలలోను దేశంలో పెరిగిన జాతీయ సంపదలో అత్యధిక భాగం 75 గుత్త పెట్టుబడిదారీ కుటుంబాల చేతులలోకి పోయినమాట యథార్థంకాదా? దేశంలో పారిశ్రామికోత్పత్తి జీవనప్రమాణాలు పెరిగాయా? లేక పెట్టుబడిదారుల సంపద పెరిగిందా? అందుకు పేరే సమాధానం అక్కరలేదు. ఈ క్రింది అంకెల వివరణలే సరియైన సమాధానం

	1963-64	1967-68
	కోట్ల రూపాయలలో	
1. టాటా	411	584
2. బిర్లా	292	575
3. మార్టిన్ బర్న్	140	174
4. అంగార్	77	124
5. ఎ పి సి.	77	105
6. థాపర్	71	103
7. వాలాబ్. జైన్	67	79
8 ఇర్విన్. ఎయిర్లిర్స్	60	78
9 జె. కె సింఘానియా	59	78
10 మోరార్జీ. గోకుల్‌దాస్	57	107
11. వాల్చాంద్	55	86
12 శ్రీరామ్	54	107
13. సింధియా	46	65
14. గోయంకా	46	65
15. మఫత్‌లాల్	45	135
16 సారాబాయ్	43	72
17. అంధ్రూయిల్	41	54
18. కిర్లోస్	41	62
19 బి పి టి.	36	51
20 కిల్విండ్	35	39

75 బడా పెట్టుబడిదారీ కుటుంబాల ఆస్తులు మొత్తం 1966 లో రు. 3418 కోట్లనుండి 1968 నాటికి 40.42 శాతం పెరిగిపోయాయి.

కార్మిక శాఖ చొరవకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 9

సకాలంలో చర్చలు జరిగినట్లయితే రైల్వే సమ్మె నివారించబడేదని, కనుక రైల్వే కార్మికమంత్రి చొరవ తీసుకొని చర్చలకు ఏర్పాటు చేయవలసిన నేడు లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యులతోసహా పలువురు సభ్యులు సూచన చేశారు.

జార్జ్ ఫెర్నాండెజ్ అరెస్టును ఖండిస్తూ ప్రభుత్వ వ్యతిరేక వినాదాలు చేశారు.

ప్రదర్శకుల సుద్దేశాలు కేంద్ర ప్రభుత్వోద్యోగుల నాయకులు ప్రకటిస్తూ అరెస్టు అయిన నాయకులను విడుదలచేసి సంప్రతింపులు జరుపుచున్నదని యాంత్రాంగాన్ని పని చేయించడానికి తన అశక్తత తెలుపుతూ, సమ్మెనోటీసు ఇవ్వడం, సమ్మె చేయడం దేశ రక్షణ నిబంధనలకింద శిక్షార్హమని అన్నారు.

ప్రభుత్వం అరెస్టుచేసిన నాయకులను విడుదల చేయడానికి ఇష్టపడకపోతే, జైలులోనే చర్చలు ప్రారంభించవచ్చునని ఫెర్నాండెజ్ చేసిన సూచన ఎవరి ప్రయోజనాలకు అనుగుణమైనదో కమ్యూనిస్టేతర సభ్యులు అడిగారు.

ఈ విషయమై రైల్వే మంత్రికి సలహా ఇవ్వదలుచుకుంటే, ఇది తనకూ రైల్వే మంత్రికి సంబంధించిన విషయమని మంత్రి శ్రీ రమణారెడ్డి అన్నారు.

శ్రీ మధులిమాయేకు సమాధానం చెబుతూ తాను ఉభయసభల సభ్యుడనే సత్యం నెరవేర్చేని, అయినప్పటికీ ఫెడ్‌యూనియన్ ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా అర్థించడం జరిగిందని, ఆ అర్థనలో తాను తర్వాతి సారి ఇచ్చిన సమాధానం ఆ అర్థనలో తాను చెప్పిన సారాంశమని అయన అన్నారు.

ఆరోజుండి రైల్వేమెన్ ఫెడరేషన్ పేరుతో కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్ ఎ డాంగేను ఉద్దేశిస్తూ రైల్వేబోర్డు సభ్యులు పంపిన కొన్ని హామీలను శ్రీమతి యే సభలో చూపించారు.

ఈ విషయాన్ని పరిశీలించగలనని మంత్రి రమణారెడ్డి తెలుపుతున్నారు.

ప్రభుత్వంలోని పి. ఐ. ఎ ఎ ఇండియా ఈ పని చేస్తున్నారని కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అన్నారు.

సంప్రదింపులు జరుపుతున్న సంగతులు సమ్మె నోటీసు ఇవ్వకపోవడం కార్మిక మంత్రి రాజీ సంప్రదింపులను చొరవ తీసుకోవాల్సిన బాధ్యత లేదా అని కమ్యూనిస్టు సభ్యులు ఇంద్రజిత్‌గుప్తా ప్రశ్నించారు.

మంత్రి సమాధానంచెబుతూ పార్లమెంటు నివాద పట్టం ప్రకారం సమస్యలకు పరిష్కారానికి వారంరోజుల సమయం పట్టిందనీ అలా తెలిపారు. కార్మికుల సమస్యలు మూలస్థితిగా అర్థమైనట్లు చేయడం ఇవ్వవస్తే పరిష్కారం చేయడం సమ్మెనుండకుండా కార్మిక ప్రయోజనానికి వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యలనుగూడ విస్మరించి అభివృద్ధి నిరోధక ఎత్తడాన్ని విధానాలను స్పష్టంచేసింది.

ఢిల్లీ కేంద్ర ఉద్యోగుల ప్రదర్శన

రైల్వేకార్మికులకుతోడ్పాటు

న్యూఢిల్లీ, మే 9

రైల్వే ఉద్యోగులకు సంఘీభావంగా కేంద్ర ప్రభుత్వోద్యోగులు నేటి మధ్యాహ్నం యిక్కడ శ్రమ శక్తిభవన్ ఎదుట ప్రదర్శన జరిపారు.

జార్జ్ ఫెర్నాండెజ్ అరెస్టును ఖండిస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

ప్రదర్శకుల సుద్దేశాలు కేంద్ర ప్రభుత్వోద్యోగుల నాయకులు ప్రకటిస్తూ అరెస్టు అయిన నాయకులను విడుదలచేసి సంప్రదింపులు జరుపుచున్నదని యాంత్రాంగాన్ని పని చేయించడానికి తన అశక్తత తెలుపుతూ, సమ్మెనోటీసు ఇవ్వడం, సమ్మె చేయడం దేశ రక్షణ నిబంధనలకింద శిక్షార్హమని అన్నారు.

ప్రభుత్వం అరెస్టుచేసిన నాయకులను విడుదల చేయడానికి ఇష్టపడకపోతే, జైలులోనే చర్చలు ప్రారంభించవచ్చునని ఫెర్నాండెజ్ చేసిన సూచన ఎవరి ప్రయోజనానికి అనుగుణమైనదో కమ్యూనిస్టేతర సభ్యులు అడిగారు.

ఈ విషయమై రైల్వే మంత్రికి సలహా ఇవ్వదలుచుకుంటే, ఇది తనకూ రైల్వే మంత్రికి సంబంధించిన విషయమని మంత్రి శ్రీ రమణారెడ్డి అన్నారు.

శ్రీ మధులిమాయేకు సమాధానం చెబుతూ తాను ఉభయసభల సభ్యుడనే సత్యం నెరవేర్చేని, అయినప్పటికీ ఫెడ్‌యూనియన్ ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా అర్థించడం జరిగిందని, ఆ అర్థనలో తాను తర్వాతి సారి ఇచ్చిన సమాధానం ఆ అర్థనలో తాను చెప్పిన సారాంశమని అయన అన్నారు.

ఆరోజుండి రైల్వేమెన్ ఫెడరేషన్ పేరుతో కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్ ఎ డాంగేను ఉద్దేశిస్తూ రైల్వేబోర్డు సభ్యులు పంపిన కొన్ని హామీలను శ్రీమతి యే సభలో చూపించారు.

ఈ విషయాన్ని పరిశీలించగలనని మంత్రి రమణారెడ్డి తెలుపుతున్నారు.

ప్రభుత్వంలోని పి. ఐ. ఎ ఎ ఇండియా ఈ పని చేస్తున్నారని కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అన్నారు.

సంప్రదింపులు జరుపుతున్న సంగతులు సమ్మె నోటీసు ఇవ్వకపోవడం కార్మిక మంత్రి రాజీ సంప్రదింపులను చొరవ తీసుకోవాల్సిన బాధ్యత లేదా అని కమ్యూనిస్టు సభ్యులు ఇంద్రజిత్‌గుప్తా ప్రశ్నించారు.

మంత్రి సమాధానంచెబుతూ పార్లమెంటు నివాద పట్టం ప్రకారం సమస్యలకు పరిష్కారానికి వారంరోజుల సమయం పట్టిందనీ అలా తెలిపారు. కార్మికుల సమస్యలు మూలస్థితిగా అర్థమైనట్లు చేయడం ఇవ్వవస్తే పరిష్కారం చేయడం సమ్మెనుండకుండా కార్మిక ప్రయోజనానికి వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యలనుగూడ విస్మరించి అభివృద్ధి నిరోధక ఎత్తడాన్ని విధానాలను స్పష్టంచేసింది.

అధికారుల అసంతృప్తి

న్యూఢిల్లీ, మే 9

రైల్వే కార్మిక సమ్మె పరిణామం ఉత్తర ప్రాంతంలో సరకుల రవాణా అసంతృప్తికరంగా ఉన్నదని ఉత్తర రైల్వే జనరల్ మేనేజరు శ్రీ సి యస్ ఎర్రమిల్లర్ నేడిక్కడ విలేకరులకు తెలియజేశారు.

తుగ్లకాబాద్, మొఘల్‌సరాయ్ యార్డులలో యిబ్బంది కారణంగా సరకుల రవాణా జరగడం లేదని అయన చెప్పారు.

సైన్యపు రాకపోకలకు అవసరమైన వాహనాలను అందించడం కార్మిక సమ్మె ఫలితంగా తలపడేందుకు ఎంతగా ప్రయత్నం కుంటి అని నాయకులను అరెస్టు చేశారని విమర్శించింది.

సంప్రదింపులను భగ్నం చేసి కార్మికులతో సామరస్యంగా తలపడేందుకు ఎంతగా ప్రయత్నం కుంటి అని నాయకులను అరెస్టు చేశారని విమర్శించింది.

సంప్రదింపులను భగ్నం చేయడం, కార్మికులను మూలస్థితిగా అర్థమైనట్లు చేయడం ఇవ్వవస్తే సమ్మెను అణచివేయడం కార్మిక ప్రయోజనానికి వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యలనుగూడ విస్మరించి అభివృద్ధి నిరోధక ఎత్తడాన్ని విధానాలను స్పష్టంచేసింది.

రైల్వేకార్మికులకుతోడ్పాటు

న్యూఢిల్లీ, మే 9

రైల్వే ఉద్యోగులకు సంఘీభావంగా కేంద్ర ప్రభుత్వోద్యోగులు నేటి మధ్యాహ్నం యిక్కడ శ్రమ శక్తిభవన్ ఎదుట ప్రదర్శన జరిపారు.

జార్జ్ ఫెర్నాండెజ్ అరెస్టును ఖండిస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

ప్రదర్శకుల సుద్దేశాలు కేంద్ర ప్రభుత్వోద్యోగుల నాయకులు ప్రకటిస్తూ అరెస్టు అయిన నాయకులను విడుదలచేసి సంప్రదింపులు జరుపుచున్నదని యాంత్రాంగాన్ని పని చేయించడానికి తన అశక్తత తెలుపుతూ, సమ్మెనోటీసు ఇవ్వడం, సమ్మె చేయడం దేశ రక్షణ నిబంధనలకింద శిక్షార్హమని అన్నారు.

ప్రభుత్వం అరెస్టుచేసిన నాయకులను విడుదల చేయడానికి ఇష్టపడకపోతే, జైలులోనే చర్చలు ప్రారంభించవచ్చునని ఫెర్నాండెజ్ చేసిన సూచన ఎవరి ప్రయోజనానికి అనుగుణమైనదో కమ్యూనిస్టేతర సభ్యులు అడిగారు.

ఈ విషయమై రైల్వే మంత్రికి సలహా ఇవ్వదలుచుకుంటే, ఇది తనకూ రైల్వే మంత్రికి సంబంధించిన విషయమని మంత్రి శ్రీ రమణారెడ్డి అన్నారు.

శ్రీ మధులిమాయేకు సమాధానం చెబుతూ తాను ఉభయసభల సభ్యుడనే సత్యం నెరవేర్చేని, అయినప్పటికీ ఫెడ్‌యూనియన్ ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా అర్థించడం జరిగిందని, ఆ అర్థనలో తాను తర్వాతి సారి ఇచ్చిన సమాధానం ఆ అర్థనలో తాను చెప్పిన సారాంశమని అయన అన్నారు.

ఆరోజుండి రైల్వేమెన్ ఫెడరేషన్ పేరుతో కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్ ఎ డాంగేను ఉద్దేశిస్తూ రైల్వేబోర్డు సభ్యులు పంపిన కొన్ని హామీలను శ్రీమతి యే సభలో చూపించారు.

ఈ విషయాన్ని పరిశీలించగలనని మంత్రి రమణారెడ్డి తెలుపుతున్నారు.

ప్రభుత్వంలోని పి. ఐ. ఎ ఎ ఇండియా ఈ పని చేస్తున్నారని కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అన్నారు.

సంప్రదింపులు జరుపుతున్న సంగతులు సమ్మె నోటీసు ఇవ్వకపోవడం కార్మిక మంత్రి రాజీ సంప్రదింపులను చొరవ తీసుకోవాల్సిన బాధ్యత లేదా అని కమ్యూనిస్టు సభ్యులు ఇంద్రజిత్‌గుప్తా ప్రశ్నించారు.

మంత్రి సమాధానంచెబుతూ పార్లమెంటు నివాద పట్టం ప్రకారం సమస్యలకు పరిష్కారానికి వారంరోజుల సమయం పట్టిందనీ అలా తెలిపారు. కార్మికుల సమస్యలు మూలస్థితిగా అర్థమైనట్లు చేయడం ఇవ్వవస్తే సమ్మెను అణచివేయడం కార్మిక ప్రయోజనానికి వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యలనుగూడ విస్మరించి అభివృద్ధి నిరోధక ఎత్తడాన్ని విధానాలను స్పష్టంచేసింది.

శ్రీ కరుణానిధి విజ్ఞప్తి

శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ నిన్న చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొనినంప్రదింపులను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వానికి తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. కరుణానిధి నేడు విజ్ఞప్తి చేశారు.

నాయకుల విడుదలకు డిమాండు

అరెస్టయిన నాయకులందర్నీ తక్షణం బేషరతుగా విడుదలచేసి, సంప్రదింపుల ద్వారా సమస్యలకు పరిష్కారానికి తగిన పరిస్థితి కల్పించాలి

ప్రభుత్వ ప్రజాతంత్ర వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పోరాడుతున్న రైల్వే కార్మికులకు ప్రజలంతా సంఘీభావం తెలపాలని కోరింది.

రైల్వే సమ్మె జరగకుండా సంప్రతింపుల బంతిని రేలాన్ని రెట్టిన బాధ్యత పూర్తిగా ప్రభుత్వమూ రైల్వేబోర్డు పైనే ఉందని పేర్కొంది.

సంప్రదింపులను భగ్నం చేసి కార్మికులతో సామరస్యంగా తలపడేందుకు ఎంతగా ప్రయత్నం కుంటి అని నాయకులను అరెస్టు చేశారని విమర్శించింది.

సంప్రదింపులను భగ్నం చేయడం, కార్మికులను మూలస్థితిగా అర్థమైనట్లు చేయడం ఇవ్వవస్తే సమ్మెను అణచివేయడం కార్మిక ప్రయోజనానికి వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యలనుగూడ విస్మరించి అభివృద్ధి నిరోధక ఎత్తడాన్ని విధానాలను స్పష్టంచేసింది.

సుప్రీంకోర్టుకు స్పీకరే పోరాడు

జనరల్ పర్పస్ కమిటీ అభిప్రాయం

న్యూఢిల్లీ, మే 9

రాష్ట్రపతి ఎన్నికల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును ధిక్కరించడం కేంద్రప్రభుత్వానికి శోభనిచ్చదని జనరల్ పర్పస్ కమిటీ అభిప్రాయపడింది.

రాష్ట్రపతి ఎన్నికలపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని ప్రభుత్వం కోరిన సంప్రదింపుల కోసం స్పీకర్, అధ్యక్షుల కోర్టుకు హాజరుకావాలని కోరుతూ నోటీసులు యిచ్చిన విషయంపాలకులకు విదితమే.

సుప్రీంకోర్టు నోటీసును జనరల్ పర్పస్ కమిటీలో చర్చించడం జరిగింది. విచారణకు ప్రస్తావించడానికి వీలుకాని పరిస్థితి ఏర్పడినందున కమిటీ వ్యక్తం చేసింది. లోక్‌సభ, రాజ్యసభలలో శ్రీ విల్లార్, శ్రీ జి. యస్ పథక్‌లు ప్రకటించారు.

కమిటీ నిర్ణయాన్ని సుప్రీంకోర్టుకు తెలియచేయడం జరుగుతుందని శ్రీ విల్లార్ అన్నారు.

ఇథియోపియా విదేశాంగమంత్రి రా

ప్రభుత్వం ప్రతిష్టకు పెనుగులాడితే వినాశనాన్ని తెచ్చిపెట్టినట్లే

లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై మసంగిస్తూ శ్రీ ఇంద్రజిత్‌గుప్తా హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 9

ఈ దశలో కూడా ప్రభుత్వం ప్రతిష్టకోసం పాకులాడటమంటే మరింతఇబ్బందిని వినాశనాన్ని తెచ్చిపెట్టినట్లవుతుందనీ, అదిక పూడ్చలేని నష్టాన్ని కలిగిస్తుందనీ మ్యూనిస్టుపక్షనాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా నేడు లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై మసంగిస్తూ అన్నారు.

రైల్వే కార్మికులకునమ్మే అంటే వరదా లేదు. కానీ బాధని ఇంకా అణచెయ్యాలని ప్రభుత్వం అనుకుంటే కార్మికులు ప్రతిఘటించి తీరుతారు అని హెచ్చరించారు.

దేశవ్యాప్త సంక్షోభానికి ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. విస్తృతంగా అరెస్టులు జరిపి సంప్రదింపులను భగ్నంచేసింది ప్రభుత్వమేనన్నారు. ఇలాంటివైపరిణామం ఎక్కడా జరగలేదని చెప్పారు.

సంప్రదింపులు విఫలమయ్యాయనడం సత్యదూరం కాదు. నిజానికి కొంత పురోగతి కూడా మిల్లగా జరిగింది. అయితే సంప్రదింపులు కొనసాగించాలంటే ప్రభుత్వానికి పట్టదూ గిట్టలేదు.

డిమాండ్లను ఒప్పుకోలేదు; ట్రిబ్యూనల్ నుఒప్పుకున్నారు

మియాయ్ ట్రిబ్యునల్‌ను ఒప్పుకున్న ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను ఒప్పుకున్నదంటూ ప్రజల్ని వక్రంచటానికి పట్టిస్తోంది. ఆ ట్రిబ్యునల్ అవార్డు కేవలం కొన్ని కాటగిరీల కార్మికులకు వర్తించింది.

బోనస్ సమీక్ష పథకం నివేదిక కోసం అతో ప్రగతిశీల పార్టీలు ఎలాచేశులు కలుసుకుంటున్నాయో ఆశ్చర్యంగాఉంది అన్నారు.

ప్రతిపక్షాలను చీల్చడానికి శ్రీ మాలవీయ చేస్తున్న యాత్నాలు ఫలించబోవని శ్రీజాక్ పాయ్ అన్నారు.

ప్రతిపక్షాలు రాజకీయ దురుద్దేశంతో సమ్మెను సాగిస్తున్నాయనీ శ్రీ ఎ. పి. శర్మ (కాం) అన్నారు.

20 లక్షల రైల్వే కార్మికుల డిమాండ్లే వాళ్ల దేశంలో కోట్లాది ప్రజల కర్ష దరిద్రంలో ఉన్న నివయం గుర్తించాలని శ్రీ నంద్రజిత్ యాదవ్ (కాం) అన్నారు. ప్రతిపక్షాలు ఆర్థిక సంక్షోభాన్ని సృష్టిస్తున్నాయన్నారు.

సమ్మె విరమణకు జగ్‌జీవన్‌రామ్ విజ్ఞప్తి

రైల్వే ఉద్యోగుల వివిధ డిమాండ్లపై చర్చలను తిరిగి ప్రారంభించేందుకు వీలుగా సమ్మెను విరమించవలసిందిగా రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు రైల్వే ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో జోక్యం చేసుకుంటూ ఆయన పై విధంగా కోరారు. సమ్మెను విరమించేందుకు వలుకుకుడిని వినియోగించవలసిందిగా ప్రతిపక్ష పార్టీలను ఆయన కోరారు.

సమ్మె చేయడమనేది ప్రతి కార్మికుని జన్మహక్కు. ఈ హక్కు లేకుండా చేయాలని నేను కోరుకోవటంలేదు. అయితే ఈ హక్కును నివిగా ఉపయోగించాలి. ప్రస్తుత పరిస్థితిలో రైల్వే ఉద్యోగులు తమ హక్కును సక్రమంగా వినియోగించలేదు అని అరోపించారు.

దేశంలో 40 శాతానికి పైగా ప్రజలు అత్యంత దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. సమ్మెవల్ల అత్యవసర వస్తువుల సరఫరాకు అంతరాయం కలుగుతుందనీ, ధరలు పెరుగుతాయనీ, పరిణామంగా మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారనీ ఆయన అన్నారు.

రైళ్ళ రవాణా స్తంభించి పోయింది. ఇందువల్ల కేవలం ధనవంతులు మాత్రమే కాక పేదకుటుంబ వర్గాల వారు కూడా ఇబ్బందులకు గురవుతారని అన్నారు.

సమ్మెను పార్టీ సమస్యగా ప్రభుత్వం పరిగణించిందనటం పొరపాటు. రైల్వే ఉద్యోగులపై ప్రభుత్వానికి కక్ష కూడాలేదు. ఈ సమస్యను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు.

బోనస్‌పై చర్చల సమస్యేలేదు

రైల్వే మంత్రి మిశ్రా వెల్లడి

న్యూఢిల్లీ, మే 9

బోనస్ ఇవ్వాలనీ, ప్రభుత్వ రంగ కార్మికులతో సమంగా వేతన స్కేళ్ళుండాలనీ చేస్తున్న డిమాండ్లపై సంప్రదింపుల సమస్యే లేదని రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోక్‌సభలో చెప్పారు.

అవిశ్వాస తీర్మానంపై చర్చలో ఆయన జోక్యం చేసుకున్నారు.

పెన్షండెడ్ అరెస్టుమ ఆయన సమర్థించారు. సమ్మెకోసంకాక దేశ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయడానికి ఆయన యత్నిస్తున్నారన్నారు.

పై రెండూతప్ప అన్ని డిమాండ్లూ ప్రభుత్వం ఆమోదించింది ప్రతిపక్షాలు వాస్తవ్యమయ్య ఆయన చెప్పారు.

అనవరి నుండి రైల్వే కార్మికులతో జరిపిన చర్చల వివరాలు చెప్తూ తమ వైఖరిని సమర్థించుకున్నారు. సమ్మె సాగే కొద్దీ వివిధ రంగాల్లో జాతీయార్థిక వ్యవస్థ ఎలాదెబ్బ తింటుందో చెప్తూ అనేకచోట్ల పెట్రోలియం ప్రసంగించారని చెప్పారు. ఇంకా విద్యుత్ కర్మాగారాలు, మధ్యతరగతి పరిశ్రమలు, ఉక్కు ఫ్యాక్టరీలు మూతపడతామే పెన్షండెడ్ ఎత్తకమన్నారు. 15 రోజులు సమ్మె సాగితే దేశంలో సగం మంది ఆకలితో మరణిస్తారని ఆయన చెప్పినట్లు మంత్రి తెలిపారు. ఇంతలో పీలూమోడీ (స్వతంత్ర) కాని "సమ్మె ఇంకా రెండు వారాలు సాగితే రైల్వే మంత్రి ఉద్యోగంపోతుంది" అన్నారు.

రాత్రి 8.40 గంటలకు పరిస్థితి చూస్తే పానింజరీ, గూడ్సు రవాణా మొత్తంమీద అనుకున్న దానికంటే మెరుగుపడినట్లు మిశ్రా చెప్తున్నారు సమ్మెలో చేరకుండా వున్న "విధేయులైన" ఎనిమిదిని మంత్రి మెచ్చుకున్నారు. కాంగ్రెసువారు హర్షధ్వానాలు చేశారు.

కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 9

రేపటినుండి సమ్మె చేసినట్లయితే భారత రక్షణ నిబంధనలక్రింద శిక్షింపవలసి వస్తుందని కేంద్ర ప్రభుత్వోద్యోగులకు హెచ్చరిక చేయబడింది.

రైల్వే సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు వ్యక్తం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులలో ఒక పెద్దవర్గ సమ్మెకు తలపడిన దృష్ట్యా యీ హెచ్చరిక చేయబడింది.

మే 10 నుండి సమ్మె చేయాలనే ఉద్దేశం వచ్చుతున్నట్లు కేంద్ర ప్రభుత్వోద్యోగులలో కొంతభాగం నోటీసు యిచ్చినట్లు, ప్రభుత్వ దృష్టికి వచ్చినట్లు హోం మంత్రిత్వశాఖ చెప్పింది.

ప్రధాని చర్చలు

(1 వ పేజీ తరువాయి)

ఉదయం గం. 9.30 లకు సమావేశం ప్రారంభమైంది.

ఎటువంటి నిర్ణయం చెయ్యకుండానే సమావేశం గం. 11.15 లకు ముగిసింది.

అవిశ్వాస తీర్మానం ద్వారా ఏర్పడిన పరిస్థితిపై ప్రతిపక్ష నాయకులతో జరిగిన సమావేశం హుందాతనంగా జర్గింది.

చర్చలో ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకుల సమ్మె పరిష్కారం కావాలనే వాంఛ వ్యక్తంచేశారు. కాని అందుకు తీసుకోవలసిన చర్యలపై ఉభయులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు.

ప్రతిష్టకోసం ప్రాకులాడక, సంప్రదింపులకు సిద్ధం కావలసిందిగా ప్రతిపక్ష నాయకుల ప్రభుత్వాన్ని కోరగా, కార్మికుల కోర్కెలపై తిరిగి చర్చలు ప్రారంభించడానికి ముందు సమ్మెను ఉపసంహరించుకోవలసిందిగా పాలకపార్టీ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులను కోరారు.

కురేషీ పత్రికాగోష్ఠి

